సాక్షి ఏలూరు

గురువారం । 4 । జూన్ । 2026

ఆలయ అభివృద్ధికి విరాళం

కాళ్ల: కాళ్లకూరులో వేంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు దివంగత వేటుకూరి శివరామరాజు కుమారులు రూ.1,01,116 విరాళంగా అందజేశారు.

ఐటీఐ దరఖాస్తులకు గడువు

ఉండి: ఐటీఐలో చేరే విద్యార్థులు ఈనెల 30న సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు 08816 297093, 9666407468లో సంప్రదించవచ్చు.

డీపీఓగా మల్లికార్జునరావు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు జిల్లా పంచాయతీ అధికారిగా నియమితులైన జీవీకే మల్లికార్జునరావు బుధవారం కలెక్టర్ వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిశారు.

న్యూస్‌లీల్

మద్ది ఆలయ హుండీ లెక్కింపు

68 రోజులకు రూ.48.29 లక్షల ఆదాయం

ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: గుర్వాయిగూడెం మద్ది క్షేత్రంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. జిల్లా దేవదాయశాఖ అధికారి కూచిపూడి శ్రీనివాస్, మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం చైర్మన్ రాజాన సత్యనారాయణ పర్యవేక్షణలో పోలీసు, రెవెన్యూ అధికారుల సమక్షంలో కేవీవీ బ్యాంక్ సిబ్బంది హుండీ లెక్కింపు నిర్వహించారు. 68 రోజులకు గాను హుండీల ద్వారా రూ.47,29,876, అన్నదానం హుండీ ద్వారా రూ.99,456 మొత్తం రూ.48,29,332 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్‌వీ చందన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ధూళిపాల సూర్యచంద్ర వెంకట ప్రభాకరరావు, దూనబోయిన నారాయణ మూర్తి, వల్లూరి సునీత, ఆరుగోళ్ళు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమాలు

కైకలూరు: చంద్రబాబు రెండేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను ప్రజలకు వివరించడానికి పార్టీ అధ్యక్షుడు వైస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమం కైకలూరు పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటలకు, కలిదిండి సెంటర్ దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) బుధవారం చెప్పారు. కైకలూరు, కలిదిండి మండల నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు హాజరు కావాలని కోరారు.

సర్‌పై శిక్షణ కార్యక్రమం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రాష్ట్ర సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాలు నుంచి బుధవారం స్పెషల్ ఇన్టెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026)పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏలూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ సర్‌పై ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలకు, బీఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని డీఆర్‌ఓని ఆదేశించారు. స్పెషల్ ఇన్టెంటివ్ రివిజన్‌పై ప్రతి రోజు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని ఆదేశించారు.

నష్టపరిహారం అందించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి భూములందించిన రైతులకు పరిహారాన్ని వెంటనే అందించాలని జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జాతీయ రహదారి భూసేకరణ, నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జాతీయ రహదారి ఎన్‌హెచ్ 365 బీబీ జీలుగుమిల్లి నుంచి పట్టిసీమ రహదారి పనులకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని విడుదల చేయాలని జాతీయ రహదారి సంస్థ అధికారులను ఆదేశించారు. నష్టపరిహారం పొందిన వారి నుంచి భూమిని స్వాధీనం చేసుకుని రోడ్డు కాంట్రాక్టర్‌కు అప్పగించాలని సంబంధిత తహసీల్దార్‌ను జేసీ ఆదేశించారు.

చింతమనేని X జెడ్పీ చైర్‌పర్సన్

- కూటమిలో కుమ్ములాటల పర్వం
- జెడ్పీ చైర్‌పర్సన్‌ను గతంలో కోవర్టు అన్న చింతమనేని
- పార్టీ నుంచి గెంటేయడానికి చింతమనేని ప్రయత్నం: జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఏలూరు జిల్లాలో కూటమి పార్టీల మధ్య మాటల యుద్ధానికి తెరలేచింది. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీల మధ్య కొనసాగుతున్న ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. గతంలో జెడ్పీ చైర్‌పర్సన్‌ను ఉద్దేశించి చింతమనేని కోవర్టు అంటూ వ్యాఖ్యలు చేయగా.. తాజాగా పార్టీ నుంచి గెంటేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారంటూ చింతమనేనిని ఉద్దేశించి జెడ్పీ చైర్‌పర్సన్ విమర్శలు చేశారు. దీంతో కూటమి కుమ్ములాటకు మళ్లీ తెరలేచింది.

చింతమనేని ప్రభాకర్ కొద్ది నెలల క్రితం జరిగిన ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడి ప్రమాణస్వీకార సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కూటమి పార్టీలో కోవర్టులున్నారని.. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నేతలతో ఇబ్బందులు ఉన్నాయని వ్యాఖ్యలు చేయగా అదే వేదికపై ఉన్న మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా స్పందించారు. పార్టీలో ఎవరిని చేర్చుకోవాలనేది అధిష్టానందే తుది నిర్ణయమని, దానికనుగుణంగా అన్ని ఉంటాయని బదులిచ్చారు. దీంతో మంత్రి వర్సెస్ చింతమనేని వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. చింతమనేని జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీని ఉద్దేశించి మాట్లాడారు. గత కొన్నేళ్ళుగా ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు, రాజకీయ వివాదాలు కొనసాగుతున్నాయి. ఎన్నికల అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ టీడీపీలో చేరికను చింతమనేని అడ్డుకునే ప్రయత్నం చేసినా ఫలించలేదు.

నియోజకవర్గంలో జెడ్పీ చైర్‌పర్సన్‌కు చెక్!

సమావేశాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ వేదికపైన, ఎమ్మెల్యేలకు కింద కుర్చీలు వేయడంపై ఒకసారి వివాదం రేగింది. జెడ్పీ చైర్‌పర్సన్ సొంత మండలమైన పెదపాడులోని సత్యవోలు, నాయుడుగూడెం, కొత్తముప్పర్రులో పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ నిధులతో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి జెడ్పీ చైర్‌పర్సన్ పేరు లేకుండా శిలాఫలకాలు ఎమ్మెల్యే వేయించారనేది ఆరోపణ.

సత్యవోలులో సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయ్యి కార్యకలాపాలు ప్రారంభమైనా ఓపెనింగ్ చేయకుండా ఎమ్మెల్యే అడ్డుకున్నారనేది అభియోగం. తాజాగా జెడ్పీలో గ్రూపులు ఏర్పాటు చేసి చైర్‌పర్సన్ నిర్ణయాలకు గండికొట్టేలా పావులు కదుపుతున్నారు. ఈ పరిణామాల క్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ప్రొటోకాల్ వివాదంపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో కలెక్టర్‌ను వివరణ కోరినట్లు సమాచారం. మరోవైపు దెందులూరులో అడ్డగోలుగా మైనింగ్ దందా సాగుతున్న క్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ మైనింగ్ తవ్వకాలపై సమీక్ష నిర్వహించడం చింతమనేనికి కోపం తెప్పించింది. దీనిపై ఇన్‌చార్జి మంత్రి జెడ్పీ చైర్‌పర్సన్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. దెందులూరు ఎమ్మెల్యే పైనా జెడ్పీ చైర్‌పర్సన్ సీఎంకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల క్రమంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తనను పార్టీ నుంచి గెంటివేయడానికి దెందులూరు నేతలు కుట్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

టీడీపీ నుంచి గెంటేయాలనే కుట్ర

జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ

ఏలూరు రూరల్: కొందరు నాయకులు తనను టీడీపీ నుంచి గెంటేయాలని కుట్ర చేస్తున్నారని ఉమ్మడి పశ్చిమగోదావరి జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ఆరోపించారు. దీనిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసే పిరికివాళ్లం కాదని, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ధైర్యంగా ఎదుర్కొంటానన్నారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో భర్త ప్రసాద్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. గతంలో రాజకీయ ప్రత్యర్థులుగా ఎదుర్కొన్న నాయకులు నేడు అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారన్నారు. కొద్దిరోజుల క్రితం ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎమ్మెల్యే బడేటి చంటిని కలిసి శుభాకాంక్షలు చెప్పామని, ఈ సమయంలో కొందరు దెందులూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు వైఎస్ఆర్‌సీపీ నుంచి వచ్చిన వలస పక్షులు అంటూ గేలి చేస్తూ, పలు పత్రికల్లో వార్తలు రాయించారని గుర్తు చేశారు. పార్టీలో అందరికీ మేం నచ్చాలని లేదని, మాకు కూడా కొందరు నచ్చరన్నారు. బాధ్యతలు చేపట్టిన సీఈఓ నేటికీ చైర్‌పర్సన్‌ను కలవలేదన్నారు. జెడ్పీ ఉద్యోగులు సైతం రెండు వర్గాలుగా విడిపోయి, పాలనను సాగనీయడం లేదన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నిన మా బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామన్నారు.



మర్యాదపూర్వక కలయిక

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని బుధవారం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

- సాక్షి అమరావతి

దాడి చేసిన నిందితుడిపై చర్యలేవి?

ఆగిరిపల్లి: మండలంలోని శోభనాపురం వైఎస్సార్‌సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన సాంబశివరావుపై విచక్షణ రహితంగా దాడి చేసిన టీడీపీ నాయకుడిపై ఇంతవరకు సరైన చర్యలు ఎందుకు తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పోలీసు అధికారులను ప్రశ్నించారు. విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న సాంబశివరావును ఆయన మంగళవారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు సాంబశివరావును దారి కాచి కూతురి ముందే తీవ్రంగా దాడి చేశారన్నారు. ఆగిరిపల్లి టీడీపీ మండల అధ్యక్షుడు దాడి చేయించాడని సాంబశివరావు, అతని కుటుంబ సభ్యులు చెబుతున్నా అతనిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రంగా గాయపరిచిన టీడీపీ నాయకుడు ఇంద్రపై తూతు మంత్రంగా కేసు నమోదు చేశారన్నారు. అతను దర్జాగా బయట తిరుగుతున్నాడని ఆరోపించారు. టీడీపీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. ఇప్పటికైనా సాంబశివరావుపై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతున్న సాంబశివరావును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

దైవదర్శనానికి వెళ్లి వడదెబ్బతో మృతి

మోపిదేవి ఆలయంలో మరణించిన శ్రీదేవి

కైకలూరు: దైవదర్శనానికి వెళ్లి రాత్రి గుడిలో నిద్రించిన మహిళ ఉదయం చూసేసరికి మరణించిన ఘటన కృష్ణాజిల్లా మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో బుధవారం జరిగింది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కైకలూరు సంతమార్కెట్ సెంటర్‌లో నివసిస్తున్న మానుపాటి శ్రీదేవి(50)కి భర్త మరణించగా కుమార్తె సాయిపూజితకు వివాహమై భీమవరంలో ఉంటుంది. మృతురాలు శ్రీదేవి సమీప గృహాల్లో పనులు చేసుకుని ఒంటరిగా జీవిస్తోంది. ఈమె వివిధ దైవదర్శనాల నిమిత్తం ఆదివారం ఇంటి నుంచి వెళ్లినట్లు బంధువులు చెబుతున్నారు. మంగళవారం పగలు ఎండలో మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర ఆలయానికి చేరుకుంది. రాత్రి గుడివద్ద నిద్ర చేసింది. ఆమెకు నిద్ర పట్టక మధ్య రాత్రిలో ఆందోళనతో తిరిగినట్లు సమీప వ్యక్తులు చెబుతున్నారు. బుధవారం మరణించి ఉండటాన్ని భక్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మోపిదేవి ఎస్సై గౌతంకుమార్ శ్రీదేవి మృతదేహానికి అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం బంధువులు గ్రామంలో దహన సంస్కారాలు పూర్తి చేశారు. శ్రీదేవి పగలు ఎండలో నడవడం వలన వడదెబ్బకు గురై మృతి చెందినట్లు తెలిపారు.

అటవీ ప్రాంతాల గుర్తింపు వేగవంతం చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో అటవీ, అడవి వంటి ప్రాంతాల గుర్తింపు డిజిటలైజ్ పనులు వేగవంతం చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం అటవీ భూములు, ప్రాంతాలను గుర్తించి డిజిటలైజ్ ప్రగతిపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నోటిఫైడ్ అడవులు, అన్-నోటిఫైడ్ అడవులు, ఆక్రమణలు, చెట్లు లేని భూములు, ప్రైవేట్ తోటల పెంపకంపై డేటా సేకరించాలన్నారు. జలధార- జలహారతి కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల రీఛార్జ్ షాఫ్టులు ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. జలధార- జలహారతిలో కాల్వలు, చెరువులలో పూడికతీత పనులను సక్రమంగా చేపట్టి నీటినిల్వ సామర్థ్యం గతం కన్నా పెరిగేలా చూడాలన్నారు. ఈ నెల రెండవ వారం నుంచి వర్షాలు ప్రారంభం కానున్న దృష్ట్యా, కురిసిన ప్రతి నీటి బొట్టును పరిరక్షించుకునేందుకు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

హత్య కేసులో జీవిత ఖైదు

కామవరపుకోట: తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన 18 ఏళ్ల యువకుడి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఏలూరు అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.మీనాదేవి తీర్పు ఇచ్చినట్లు తడికలపూడి ఎస్సై వల్లి పద్మ తెలిపారు. 2022 నవంబరు 26న సాగిపాడు గ్రామానికి చెందిన బొడ్డు నాగబాబు అదే గ్రామానికి చెందిన ఒక మహిళను తరచూ వేధిస్తూ అసభ్యంగా ప్రవర్తించేవాడు. విషయాన్ని గ్రామ పెద్దల సమక్షంలో ప్రశ్నించడంతో నిందితుడు అవమానంగా భావించి, మహిళ తమ్ముడిపై కక్ష పెంచుకున్నాడు. అతనిపై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. అప్పటి ఎస్ఐ కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.50,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల కారాగార శిక్ష అనుభవించాలని తీర్పు ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు.

ఇష్టానుసారం తవ్వకాలు

- ఆక్వా చెరువులతో వ్యవసాయ భూములకు ముప్పు
- తవ్వకాలను అడ్డుకున్న ఎఫ్‌డీవో

గుండుగొలనులో అక్రమంగా చెరువు తవ్వకం

భీమడోలు: ఆక్వాజోన్ పరిధిని విస్తరించడంతో భీమడోలు మండలంలో సంప్రదాయ వ్యవసాయ భూములు చేపల చెరువులుగా మారుతున్నాయి. సంబంధిత అధికారులు యథేచ్ఛగా అనుమతులు ఇస్తుండటంతో, ఎలాంటి అనుమతులు లేని పచ్చని పంట పొలాలను సైతం కొందరు కూటమి నేతలు గుట్టుచప్పుడు కాకుండా ఆక్వా చెరువులుగా మార్చేసుకుంటున్నారు. అనుమతుల కోసం మత్స్యశాఖ అధికారులకు లక్షలాది రూపాయలు ముట్టజెబుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంట బోదెలను ధ్వంసం చేస్తూ మురుగునీటి వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తుండటంతో, భవిష్యత్తులో తమ పొలాలు ముంపునకు గురై బీడు భూములుగా మారుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో డెల్టా ప్రాంతాలకే పరిమితమైన ఆక్వా సాగు, నిబంధనల సడలింపుతో ఇప్పుడు మెట్ట ప్రాంతాలైన గుండుగొలను, భీమడోలు పంచాయతీల్లో విస్తరిస్తుండటం రైతులు, పర్యావరణవేత్తలను కలవరపెడుతోంది. ఐదేళ్ల కితం చెరువులకు పర్మిషన్లు తీసుకున్న రైతులు అప్పట్లో కఠిన నిబంధనలు ఉండడంతో తవ్వేందుకు వెనుకడుగు వేసారు. కూటమి పాలనలో నిబంధనలు సడలించి పర్మిషన్లు ఇచ్చేందుకు మండల స్థాయి కమిటీలు సిద్ధమవుతున్నాయి. భీమడోలు మండల పరిధిలోని వేసవిలో గుండుగొలను, భీమడోలు పంచాయతీ పరిధిలో చెర్వుల తవ్వకాలు చేపట్టారు. మత్స్యశాఖ సిబ్బందికి లక్షల్లో చేతులు మారినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

తగ్గుతున్న వ్యవసాయ విస్తీర్ణం

ఆక్వా సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తున్నా, దీర్ఘకాలంలో భూమి నిస్సారం కావడం, భూగర్భ జలాలు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పంట భూములు చెరువులుగా మారడంతో వ్యవసాయ విస్తీర్ణం తగ్గి, ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఆక్వా సాగు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే, భవిష్యత్తు తరాల కోసం వ్యవసాయం, పర్యావరణం, భూగర్భ జలాల సంరక్షణ మధ్య ప్రభుత్వం సమతుల్యత పాటించడం అవసరమని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ చెరువుల తవ్వకాల అడ్డగింపు

గుండుగొలను ఆయకట్టు పరిధిలో సర్వే నెంబర్లు 524 నుంచి 580 వరకు 40 మంది రైతులకు చెందిన 90 ఎకరాల వ్యవసాయ భూమిని ఆక్వా చెరువులుగా మార్చుకునేందుకు అధికారులు అనుమతిచ్చారు. అయితే, తవ్వకాల సమయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా తవ్వి డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. ఇదే ముసుగులో అనుమతులు లేని సర్వే నెం. 526, 527ల్లోని ఏడు ఎకరాల వ్యవసాయ భూమిని సైతం రాత్రింబవళ్లు జేసీబీల సాయంతో చెరువుగా మార్చేస్తున్నారు. దీనివల్ల తమ పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయకట్టు రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం భీమడోలు మత్స్యశాఖ అధికారిణి (ఎఫ్‌డీవో) దుర్గాభవాని తన సిబ్బందితో హుటాహుటిన వెళ్లి పనులను అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెరువులు తవ్వుతున్న వారికి నోటీసులు ఇచ్చారు. అనుమతుల్లేకుండా తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

ఫారం : నెం.3
(రెగ్యులేషన్-15(1)(ఎ) చూడండి)

కోల్‌కతాలోని రుణాల వసూలు అప్పిలేట్ ట్రిబ్యునల్ లో

9 ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ స్ట్రీట్, 7వ అంతస్తు, కోల్‌కతా-700001
సాధారణ అప్పీల్ డివ్యూటి నెం. 1332 ఆఫ్ 2025
(విశాఖపట్నంలోని డి.ఆర్.టి లో ఓ.ఎ. 650 ఆఫ్ 2017 నుండి ఉత్పన్నమైనది)

మెస్సర్ జి.ఇందిరా ప్రియదర్శిని మరియు ఇతరులు .....అప్పిలుదారులు

వర్సెస్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓవర్సీస్ బ్రాంచ్, విశాఖపట్నం, దాని అసిస్టెంట్ మేనేజర్ మరియు ఇతరులచే ప్రాతినిధ్యం వహించబడింది. .....ప్రతివాదులు

1) మెస్సర్ మీనాక్షి మెర్లైన్ పుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డోర్.నెం. 21-12-1/1, నందీమి టవర్స్, 1వ అంతస్తు, సుధా హాస్పిటల్ పక్కన, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా. (రెండవ ప్రతివాది)
2) శ్రీ బిక్కిన యెడుకొండలు, డి.నెం. 12-10-6, ఎన్ఐజి-32, హెచ్.బి.కాలనీ, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా. (ప్రతివాది నెం.4)
3) శ్రీ పిసిపాటి రవికిరణ్, డి.నెం. 4-12-12, అగ్రహారం, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా. (ప్రతివాది నం.5)

సమన్లు

1. దరఖాస్తుదారు విశాఖపట్నం, డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్ గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్ జారీ చేసిన ఉత్తర్వుల వ్యతిరేకంగా, మరియు ఇతర ఉపశమనాల కోసం, 1993 అప్పుల వసూలు మరియు దివాలా చట్టం, సెక్షన్ 20 కింద అప్పులు దాఖలు చేసినందున, క్లెయిమ్‌కు సమాధానం ఇవ్వడానికి 17 జూన్, 2026న ఉదయం 10.30 గంటలకు లేదా ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం ఆ తర్వాత వెంటనే ఏదైనా సమయంలో ఈ ట్రిబ్యునల్ ముందు హాజరై లిఖితపూర్వక వాంగ్మూలం దాఖలు చేయవలసిందిగా మీకు ఇందుమూలముగా సమన్లు జారీ చేయబడుతున్నాయి.

2. మీరు ఏవైనా పత్రాలను దాఖలు చేయాలనుకుంటే, వాటిని ఒక జాబితాతో పాటు లిఖితపూర్వక వాంగ్మూలంతో కలిపి దాఖలు చేయవచ్చు.

3. మీరు ట్రిబ్యునల్ ముందు వ్యక్తిగతంగా గానీ లేదా తగిన సూచనల మేరకు ప్లీడర్/అడ్వకేట్ ద్వారా గానీ హాజరైనప్పుడు, మీ నమోదిత చిరునామా మరియు హాజరు మెమోను దాఖలు చేయాలి.

4 పైన పేర్కొన్న రోజున మీరు హాజరు కానట్లయితే మీ గైర్హాజరులోనే విచారణ జరిపి, తీర్పు చెప్పబడుతుందని గమనించగలరు.

2026వ సంవత్సరం ఏప్రిల్ 10వ తేదీన, నా చేతి మరియు ఈ ట్రిబ్యునల్ ముద్ర కింద ఇవ్వబడింది.

రిజిస్ట్రార్
రుణాలు వసూలు అప్పీలేట్ ట్రిబ్యునల్,
కోల్‌కతా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-64187
ఫస్ట్ ఫ్లోర్, రవి కాంప్లెక్స్ బిల్డింగ్, డి నెం.17-5-5, ఎ.ఎస్.ఆర్. స్టేడియం రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-534005.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(1) (క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్, ఏలూరు, ఏలూరు జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.18.08.2025 నాటికి రూ.29,77,252/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల రెండు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)** (Housing Loan A/c No. **36963464905** & Suraksha Loan A/c No. **36980236148**) + **తేది. 19.08.2025** నుండి ఒప్పందపు రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీ మహమ్మద్ అలీ అజముతుల్లా పాషా, తండ్రి: ఖాదర్ మొహిద్దీన్,** డోర్ నెం.3d-2-31, వెస్టర్న్ స్ట్రీట్, ఫిష్ ట్రీ సెంటర్, ఏలూరు, ఏలూరు జిల్లా. **మరొక చిరునామా: శ్రీ మహమ్మద్ అలీ అజముతుల్లా పాషా, తండ్రి: ఖాదర్ మొహిద్దీన్,** ఫ్లాట్ నెం.502, 4వ అంతస్తు, శ్రీ సాయి భవాని మాన్షన్ అపార్ట్‌మెంట్, శాంతి నగర్, 9వ లైన్, ఏలూరు, ఏలూరు జిల్లా వారిని కోరుతూ సదరు చట్టం నందలి సెక్షన్ 13(2) ప్రకారం **తేది. 19.08.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది. **29.05.2026** న **లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలు / హామీదారులు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతలు/హామీదారులు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది.18.08.2025 నాటికి రూ.29,77,252/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల రెండు